క్లుప్తంగా

రూ.3,33,333 పలికిన గణేశ్ లడ్డూ



లడ్డూను అందుకుంటున్న ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం వినాయక శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రూ.3,33,333 కు లడ్డూ ప్రసాదం దక్కించుకున్నారు. శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాలు భక్తులను ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు రవి, మధు, సామల మల్లారెడ్డి, అఖిలబలరాం పాల్గొన్నారు.

రామన్నపేటలో రూ . లక్ష 25వేలకు..

రామన్నపేట : మండల కేంద్రంలోని కురుమ సంఘం వద్ద నెలకొల్పిన గణనాథుడి వద్ద ఆదివారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈతాపుల రాజు అత్యధికంగా రూ . లక్ష 25వేలకు లడ్డూను దక్కించుకున్నారు. రాజును ఉత్సవకమిటీ నిర్వాహకులు సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగె నర్సింహ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఈ నెల 5న నిర్వహించనున్న మండల స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడురు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

భువనగిరి : పట్టణంలోని 11వ వార్డుకు చెందిన పలువురు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో జరుగుతున్న యువజన సంఘాల భవనం నిర్మాణ పనులను ఆదివారం మండల అధ్యక్షుడు జనగాం పాండు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, సిలివేరు మధు, జిన్న నరసింహ, నరసింహ, సిలివేరు నర్సింహ, సిలివేరు భూములు, కిష్టయ్య, గోపే రాజు, యాదయ్య, లలిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చౌటుప్పల్ : మండలంలోని ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదివారం ఆకాష్ ప్రజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల వ్యాప్తంగా ఉన్న 60మంది ఉపాధ్యాయులను ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైవేటు టీచర్ల సంఘం అధ్యక్షుడు కానుగు సతీష్, ఐలయ్య, నరేష్, నాగు, వెంకటేశం, ముత్యాలు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి పాఠశాలల గేమ్స్‌లో అండర్-14 విభాగంలో పట్టణంలోని విజ్ఞాన్ ఐఐటీ క్యాంపస్‌కు చెందిన విద్యార్థి మరికొండ గణేష్ అథ్లెటిక్స్‌లో ఛాంపియన్‌గా నిలిచి జోనల్ ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ పగిడాల జలందర్‌రెడ్డి గణేష్‌కు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌కు సన్మానం

అడ్డగూడూరు : గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన కోటమర్తి గ్రామానికి చెందిన పాశం విష్ణువర్ధన్ రావును ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి, దేవగిరి, కమ్మపాటి పరమేష్, విద్యాసాగర్, నరేందర్ పాల్గొన్నారు.

మహాగణపతి యజ్ఞం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్‌నగర్‌లో ఆదివారం మహాగణపతి యజ్ఞం నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనిత, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట మున్సిపల్‌చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మోత్కూరు: మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన బత్తిని నవ్యారాణికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.45 వేల చెక్కును ఆదివారం సర్పంచ్ బత్తిని తిరుమలేష్ అందజేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, నాయకులు కారుపోతుల యాదగిరి పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ రత్నపురం బలరాం, రమేష్, పట్నం కపిల్, మహమూద్, సంతోష్, తిరుమలేష్, పట్నం దిలీప్ పాల్గొన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో సఖి, నిరాశ్రయుల సిబ్బంది, సార్క్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల, సూరేపల్లి రమేష్, సిబ్బంది లావణ్య, మంజుల, రాకేష్, యాదగిరి పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి యాదవ్, సర్పంచ్ కస్తూరి మంజులశ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, కమిషనర్ బాలకృష్ణ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో ఏక్ తారీక్.. ఏక్ గంట.. ఏక్ సాత్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌బాబు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వంటేరు సువర్ణ, బీరయ్య, స్వరూప, మొగిలిపాక పద్మ, రాములు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, బూత్ అధ్యక్షులు అయిలయ్య, రంగయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో..

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌బాస్కర్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ సుమన్‌కళ్యాణ్, చింతకింది కాటంరాజు, సతీష్, ఏఎస్‌ఐ ఇద్దయ్య, రేణుకుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట : పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక డిగ్రీకళాశాల అధ్యాపకులు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మీనర్సు, గుత్తా నర్సింహారెడ్డి, ముత్యాల సుజాత, పిట్ట కృష్ణారెడ్డి, ఎంపీటీసీ రమేష్,ఎంపీడీఓ జలేందర్, అధ్యాపకులు యాదయ్య, బాలరాజు, ఏపీఎం రాంప్రసాద్, ఏపీఓ వెంకటేశం, ఖదీర్ పాల్గొన్నారు.



భువనగిరి : శ్రమదానం చేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : పీహెచ్‌సీలో..



బీబీనగర్ : చెత్తను తొలగిస్తున్న ఎయిమ్స్ వైద్యులు, సిబ్బంది



మోత్కూరు : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

అడ్డగూడూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ పిల్లి శ్రీకళాసుందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు.

గుండాల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తాండ్ర అమరావతి, ప్రజా ప్రతినిధులు చిందం వరలక్ష్మీ, సుశీల, రేఖ, గాయత్రి, దార సైదులు, దుంపల శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీఓ పద్మావతి, ఆనంద్, ఏపీం పక్కీరయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య కేంద్రం వైద్యులు మోసెస్ రాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. కార్యక్రమంలో అంజయ్య, అరుణ, ధనమ్మ, ప్రమీల, సిద్దమ్మ, వసంత, విజయ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. పట్టణ కేంద్రంలో మున్సిపల్ శాఖ, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మోత్కూరు: పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి హేమంత్ కుమార్, సీహెచ్‌ఓ దేవకి, పబ్లిక్ హెల్త్ నర్సు లక్ష్మి, కృష్ణ పాల్గొన్నారు.

బీబీనగర్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎయిమ్స్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం క్లీన్‌లెస్ డ్రైవ్‌ను నిర్వహించారు. పట్టణంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, సూపర్‌డెంట్ అభిషేక్ అరోరా,ఉప సర్పంచ్ దస్తగిరి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని హాజీపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, సర్పంచ్ తిరుమల కవితా వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, రాంరెడ్డి, సతీష్ గౌడ్, బాల్‌రాజ్, రామస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే కాటేస్తారు

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : అభివృద్ధికి అడ్డుపడుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే ప్రజలను కాటేస్తారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తేరాల నర్సింహులు, సిద్దులు, శ్రీను, కొండపాక నాగరాజు, వీరయ్యలతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ . 60ఏళ్లలో చేయని అభివృద్ధిని ఇప్పుడు అధికారంలోకి వచ్చి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో అనేక సంక్షేమ పథకాలను పెట్టి ప్రజలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునితను మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా కాంగ్రెస్, బీజేపీలకు రాజీనామాలు చేసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ చర్చలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ తేరాల శంకర్, యూత్ ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

బొమ్మలరామారం : రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆదివారం ఆమె శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వాటర్ క్యాన్లతో ఓట్లు రాలవని అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రతిపక్షాల ఉనికి గల్లంతవుతుందనే భయం పట్టుకుని తమపై బురుద చల్లేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ సరిత, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ఎంపీటీసీలు ఫక్కీరు రాజేందర్ రెడ్డి, రామిడి రాంరెడ్డి, అనితా ఈశ్వర్ గౌడ్, నర్సింహులు, దామోదర్ గౌడ్, సర్పంచ్‌లు మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, తిరుమల కవితా వెంకటేష్ గౌడ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, రమాదేవి రాంరెడ్డి పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలతో కేసు కొట్టివేత : వాసుదేవ్

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి చేనేత సహకార సంఘంలో అవినీతి, అక్రమాలు జరిగాయని సరైన ఆధారాలు చూపని కారణంగా కోర్టు కేసు కొట్టివేసిందని సంఘం మాజీ అధ్యక్షుడు భారత వాసుదేవ్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. 2018లో సంఘానికి చెందిన కొందరు కార్మికులు చేనేత సహకార సంఘంలో అక్రమాలు జరిగాయని అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించిన అధికారులు రూ.73లక్షల అక్రమాలు జరిగాయని తెలిపారని అన్నారు. తనపై, సంఘం కార్యవర్గంపై వచ్చిన ఈ ఆరోపణలు నిరాధారమని తాము హైకోర్టును ఆశ్రయించి తగిన సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. దీనిపై హ్యాండ్లూమ్ ఏడీ ఇచ్చిన 51 ఎంక్వైరీ రూల్స్‌కు విరుద్ధమని పేర్కొంటూ, తిరిగి సరైన సాక్షాధారాలతో రీ ఎంక్వైరీ చేపట్టి 3నెలల్లో పూర్తి చేయాలని కోర్టు ఆదేశించింద న్నారు. అయితే 4 సంవత్సరాలు గడిచినా విచారణ పూర్తిచేయకపోవడంతో కోర్టు పరిశీలించి సరైన ఆధారాలు లేనందున కేసును కొట్టివేసిందని తెలిపారు. శనివారం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని పేర్కొంటూ ఆమోదం పొందిందని అన్నారు.

మెడికల్ కళాశాలను భువనగిరిలో ఏర్పాటు చేయాలి



సమావేశంలో పాల్గొన్న బీడీఎఫ్ సభ్యులు

భువనగిరి : జిల్లాకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కళాశాలను భువనగిరిలోనే ఏర్పాటు చేయాలని భువనగిరి డవలప్‌మెంట్ ఫోరం కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మెడికల్ కళాశాలను జిల్లా కేంద్రంలో కాకుండా యాదరగిరిగుట్టలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని కళాశాలను భువనగిరిలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాలను భువనగిరిలోనే ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో ఫోరం సభ్యులు మెరుగు మధు, పులి వెంకటేష్, దేవరకొండ నర్సింహా చారి, కొత్త బాలరాజ్, మాటూరి అశోక్, వివిధ పార్టీల నాయకులు సుర్వి శ్రీనివాస్, పూస శ్రీనివాస్, శోభన్‌బాబు, అతహర్, ఇమ్రాన్, రత్నపురం బలరాం, సలావుద్దీన్ పాల్గొన్నారు.

దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకం



డ్రైవింగ్ లైసెన్స్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి : దేశ ప్రగతిలో యువత పాత్ర కీలమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలు నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ల, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, సీత వెంకటేశం, గునిగంటి మల్లేష్, సుధాకర్‌రెడ్డి, చంద్రంయాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

మోత్కూరు: అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముశిపట్ల సీపీఐ గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ గ్రామశాఖ నూతన కార్యదర్శిగా ఎండీ.అబ్బాస్ అలీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సత్తిరెడ్డి, జమీలాబీ, కొల్లు లక్ష్మయ్య, చేబెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట వయా పెద్దకందుకూరు గ్రామాల మీదుగా బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. రూ.65 లక్షల నిధులను మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొగిలిపాక రమేష్, లక్ష్మీనారాయణ, సీస రమేష్, రాంచందర్, ముత్యాలు, స్వామి గౌడ్, వేముల సత్యనారాయణ, నరేందర్, నర్సింహులు, ఆనందం, సత్యనారాయణ, లింగస్వామి పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

రామన్నపేట : బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలె చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన మండల విస్తారక్ ప్రవాస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ, ప్రభాకర్‌రావు, దోగివర్తి సుభాష్, వనం అంజయ్య, శానగొండ భిక్షమాచారి, వెంకటేశం, రమేష్, మధుకర్‌రెడ్డి, సైదులు, నరేష్‌కుమార్, దుర్గయ్య, లక్ష్మీనారాయణ, నరేష్, నర్సింహ, వెంకటేష్, స్వామి, శ్రీను, ఆనంద్, ఐలయ్య, శివకుమార్, శివరంజని, గణేష్, రమేష్, తరుణ్ పాల్గొన్నారు.

యాదవ సంఘం కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండెబోయిన రాజుయాదవ్, ఉపాధ్యక్షుడిగా రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన బాల్‌రాజ్‌యాదవ్, కోశాధికారిగా బింగి వేణు, యూత్ విభాగం అధ్యక్షుడిగా నరేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా జిట్టా రాజు, ప్రధాన కార్యదర్శిగా మల్లెబోయిన శివయాదవ్, కోశాధికారిగా మధుయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి మండల అధ్యక్షుడు సీతరాజు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, సత్యనారాయణ, మల్లన్న దేవాలయం చైర్మన్ సాయి యాదవ్, మల్లేశం, నర్సింహులు, శ్రీశైలం, మహేష్, వీరేశ్, జీవన్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

మహాత్మా.. మన్నించు



దెబ్బతిన్న గాంధీ విగ్రహం

చౌటుప్పల్: పట్టణంలోని గాంధీపార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి ఉన్న కళ్లద్దాలు, కుడిచేయి, చేతిలోని కర్ర దెబ్బతిన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. 1991 సెప్టెంబర్ 31న ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి కేవలం స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు, మహాత్ముడి జయంతి, వర్ధంతి సమయంలో దండలు వేస్తున్నారే తప్పిస్తే విగ్రహ పరిస్థితిని ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంస్థాన్ నారాయణపురం : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



రాజాపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



రామన్నపేటలో..

రాజాపేట : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దాచపల్లి రాజు, పూర్వ విద్యార్థులు వెంకటేశం, బ్రహ్మాచారి, కుమ్మరి లక్ష్మణ్, కాకల్ల ఉపేందర్, మల్లేశం, జే దేవదానం, నగేష్‌కుమార్, కృష్ణవేణి, శోభారాణి, అనసూర్య, రాజు, అంకతి బాలరాజు, భాగ్యలక్ష్మి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల 1994-95బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు శ్యాంసుందరి, షబీరా బేగం, కళావతి, రేవతి, పూర్వ విద్యార్థులు కనకాల నర్సింహ, గుజ్జ నరేష్, జ్యోతి, నాగలక్ష్మి, అండాలు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, యాస కిరణ్, ఆరె వెంకన్న, మహేష్, ఏపూరి మహేష్, తవిటి నాగరాజు, కల్యాణి, మహేశ్వరి, అనిత, సంతోష, రేణుక పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాలులో శ్రీ శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 - 2001బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి ,భాస్కర్, జిలాని, ఎల్లయ్య, నాగిరెడ్డి, జ్యోతి, ప్రభాకర్, అశోక్ రెడ్డి, ప్రసాద్, లక్ష్మణ్, అనంతరెడ్డి, పలుసం బాల రాజు, బత్తిని పాండు పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని విజ్ఞానవర్ధిని హైస్కూల్‌కు చెందిన 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోటూరి వెంకట సురేష్, సత్యనారాయణశాస్త్రి, వెంకటేష్, ముబషీర్, భిక్షమయ్య, క్రిష్ణ, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



యాదగిరిగుట్టలో..



ఆత్మకూరు(ఎం): సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



వలిగొండలో..

మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడిగా దుర్గయ్య

రామన్నపేట : అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షుడిగా రామన్నపేటకు చెందిన ముక్కాముల దుర్గయ్యను నియమిస్తూ ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యంయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్యయాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు.

తైక్వాండోతో ఆత్మరక్షణ

భువనగిరి : పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి తైక్వాండో మాస్టర్లు కృష్ణ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్లు రాధా, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

బొమ్మలరామారం : మండల కేంద్రం నుంచి శ్రీగట్టు మైసమ్మ ఆలయ పరిసరాల మీదుగా గల నక్షలో గల బండ్ల బాటను పునరుద్ధరించి జియాపల్లి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ పలువురు నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

రైతుబంధు సమితి సభ్యులకు సన్మానం

మోత్కూరు: రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులైన మోత్కూరుకు చెందిన జంగ శ్రీను, దబ్బెటి శైలజను ఆదివారం మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కూరెళ్ల పరమేశ్, మెంట నగేష్, అవిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వై నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన బండి నరేష్‌ను బీఆర్‌ఎస్‌వై నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియోజక వర్గ అధ్యక్షుడు గడ్డమీది రవీందర్ గౌడ్ ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.